ప్రతి అక్షరం ప్రజాహితం

APTEL RNI NO:2023/89112.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి: 02 సంచిక 60 | 19 శనివారం అక్టోబర్ 2024 | పేజీలు: 4 వెల 3 /

## విపక్ష హెూదాలో ఉండే అర్హత కూడా జగన్ కు లేదు -: మంత్రి అనిత





అమరావతి:

సాధ్యంకాని హామీలు ఇవ్వబోమని, ప్రతిపక్షంలో ఉండటానికి సిద్ధమేనని మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అనిత సెటైర్లు వేశారు.ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉంటామని ఆయన ఫిక్స్ అయ్యారని తెలిపారు. ప్రస్తుతం జగన్ కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. విపక్ష హెూదాలో ఉండే అర్హత కూడా లేదని చెప్పారు. గత ఐదేళ్లలో టీడీపీ నేతలపై ఎన్నో కేసులు పెట్టి వేధించారని మంత్రి అనిత మండిపడ్డారు.

## పేరుకు మాత్రమే

# ఉచిత ఇసుక...

## ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు.



అమరావతి, అక్టోబర్ 18:

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఐదు నెలల పాలనలో డీబీటీ అనేది ఎక్కడ కనపడదని.. దోచుకో, పంచుకో, తినుకో మాత్రమే కనిపించేదంటూ వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ లేదు.... సూపర్ సెవన్ లేదంటూ ఎద్దేవా చేశారు. కనీసం బడ్జెట్ కూడా పెట్టలేని అసమర్థ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఓటు అన్ అకౌంట్‌తో ఇంత కాలం నడిచే ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడ లేదంటూ ఎద్దేవా చేశారు.ఇసుక, మద్యం,పేకాట క్లబ్బులు ఏ నియోజకవర్గంలో చూసినా విచ్చలవిడిగా కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యేకు, సీఎంకు ఇంత అంటూ కప్పం కట్టకుండా ఏ పని చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో అబద్దాలకు రెక్కలు కడతారని... ప్రజల ఆశలతో చెలగాటం ఆడతారని మండిపడ్డారు. “అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితిలో ఉంది... చేయాలని ఉన్నా... చేయలేకపోతున్న అని అంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి స్వరం వినపడకుండా చేస్తారు. మార్పు పేరుతో స్కాంలకు తెరలేపుతారు” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకకు సంబంధించి దారుణమైన స్కెచ్‌లు గీశారన్నారు. 141 నియోజకవర్గాలలో లారీ ఇసుక రూ.20వేలు ఉందన్నారు. ముప్పై నియోజకవర్గాల్లో ముప్పైవేల పైనే ఉందన్నారు.గత ప్రభుత్వం కన్నా రెండు, మూడు రెట్లు ఇసుక రేట్లు పెరిగాయన్నారు. అధికారంలోకి రాగానే లెఫ్ట్ రైట్ దోచేశారని ఆరోపించారు. దసరా పండుగలో అందరూ నిమగ్నమై ఉంటే... రెండు రోజుల్లో 108 రీచ్‌లకు టెండర్ పిలిచారన్నారు. “ఎవరైనా ఎప్పుడైనా ఇలా చేయడం చూశారా.. ఒక మాఫీయా తయారు అవ్వడం... ప్రభుత్వం దగ్గర ఉండి తమ వారి చేత దోపిడీ చేయించడం. ఆ తరువాత నీకు ఇంత... నాకు ఇంత అని పంచుకోవడం. 2014 నుంచి 2019 వరకు ఇదే పద్ధతి అమలు చేశారు. బీజేపీతో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి నిస్సిగ్గుగా దోపిడీ చేస్తున్నారు. వైసీపీ హయంలో కేంద్ర ప్రభుత్వ ఫ్లాట్ ఫాం మీద ఈ టెండర్లు పిలిచాం. పేరుకు మాత్రమే ఉచిత ఇసుక...ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు. గతంలో వున్న రేటు కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు” అంటూ జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ప్రజలు మనల్ని విశ్వసించారు..

# అందరిపై బాధ్యత ఉంది

**-టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు దిశానిర్దేశం**

**-పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాలని స్పష్టీకరణ**

**-కార్యకర్త తప్పు చేసినా ఆ ప్రభావం సీఎంపైనా, పార్టీపైనా పడుతుందని వెల్లడి**



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో టీడీపీ ప్రజాప్రతినిధులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

కూటమి ప్రభుత్వ విజయాలు, టీడీపీ సభ్యత్వ నమోదు, పంచాయతీరాజ్ వ్యవస్థలు, సూపర్ సిక్స్, పల్లె పండుగ, సహా 8 అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా, లోక్ సభ స్థానాల పరిధిలోని సమస్యలను ఎంపీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... గత ఐదేళ్లలో జగన్ అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని వ్యాఖ్యానించారు. ఏ వ్యవస్థ కూడా సజావుగా పనిచేస్తోంది అనుకోవడానికి లేకుండా విధ్వంసం చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా దారిమళ్లించారని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి పరిస్థితులను చూడలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా, దాని వెనుక ఏదో ఒక గంజాయి బ్యాచ్ ఉంటోందని, తప్పు చేసిన వాళ్లను మాత్రం విడిచిపెట్టే ప్రసక్తేలేదని చంద్రబాబు హెచ్చరించారు. అధికారంలోకి రాగానే ఏడు అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడించారు.రాష్ట్రంలో ఇసుక, మద్యంపై కొత్త పాలసీలు తీసుకువచ్చామని చెప్పారు. అయితే ఇసుక, లిక్కర్ అంశాల్లోనే కాకుండా... ఇతర వ్యాపారాల్లోనూ ఎవరూ జోక్యం చేసుకోవద్దని టీడీపీ ప్రజాప్రతినిధులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మాగుంట కుటుంబం ఎప్పటినుంచో లిక్కర్ వ్యాపారంలో ఉందని, ఆ విధంగా కుటుంబ వారసత్వంగా వచ్చే వ్యాపారాలు చేసుకుంటే ఫర్వాలేదని, కొత్తగా లిక్కర్ వ్యాపారంలోకి వెళ్లి ధనార్జన చేయాలని ప్రయత్నించవద్దని హెచ్చరించారు. నేతలకు విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుందని, ఆ విశ్వసనీయత పోవడానికి నిమిషం చాలని... ఇది తనకు కూడా వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

దేశ రాజకీయాల్లో ఎప్పటినుంచో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న టీడీపీ శక్తిమంతమైన పార్టీగా ఆవిర్భవించిందని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ ఏనాడూ అధికారం కోసం అర్రులు చాచలేదని, దేశం కోసం, ప్రజల కోసం పాటుపడడమే టీడీపీకి పరమావధి అని వివరించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు టీడీపీ సమర్థవంతమైన పాత్ర పోషించిందని చంద్రబాబు తెలిపారు. నాడు ఎలాంటి పదవులు తీసుకోకుండానే వాజ్ పేయి ప్రభుత్వంలో కొనసాగామని గుర్తు చేశారు. పార్టీ కూడా ఓ కుటుంబం వంటిదేనని, చిన్న చిన్న సమస్యలు ఉండడం సహజమేనని అన్నారు. “పార్టీలో ఉన్న వారు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పటి పరిస్థితుల్లో కార్యకర్త తప్పు చేసినా సీఎంపై ఆ ప్రభావం పడుతుంది. పార్టీ కూడా నష్టపోతుంది. మిమ్మల్ని ఎవరూ గమనించడంలేదు అనుకోవద్దు. ఇటీవల ఎన్నికల్లో అవతలి వారు బస్తాల కొద్దీ డబ్బులు వెదజల్లారు. కేవలం డబ్బుతోనే ఎన్నికలు జరుగుతాయనుకోవద్దు. మనపై నమ్మకంతోనే ప్రజలు ఓటేశారు. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కాబట్టే క్రమంగా నిలదొక్కుకుంటున్నాం. కూటమిలో ఉన్నాం కాబట్టి మిగతా భాగస్వామ్య పార్టీలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి” అంటూ చంద్రబాబు కర్తవ్య బోధ చేశారు.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడా ?

## -: పీసీసీ చీఫ్ షర్మిల

ఏపీలో టీడీపీ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు ఎక్కడ అని పీసీసీ చీఫ్ వైఎస్.షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. షర్మిల విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి బస్సులో ప్రయాణించారు.బస్సులో టిక్కెట్ కొని ఉచిత ప్రయాణం ఎక్కడ అని ప్రశ్నించారు. తనతో పాటు బస్సులోని మహిళా ప్రయాణికులంతా కొన్న టికెట్లను మీడియా ముందు చూపించారు. మీకు ఉచిత బస్సు ప్రయాణం కావాలా వద్దా అని మహిళా ప్రయాణికులను ప్రశ్నించగా, వారంతా కావాలని కోరారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందన్నారు. బస్సు ప్రయాణంలో భాగంగా షర్మిల మహిళా ప్రయాణికులతో ముచ్చటిస్తూ ఉచిత సిలిండర్లు, రేషన్ బియ్యం అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచండి.

**-పాఠకులకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పించండి.**
**-విక్టోరియా రీడింగ్ రూమ్ సేవలను విస్తృతపరచండి.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:
గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రంథాలయ సంస్థ ఇన్చార్జ్ లైబ్రరీయన్ ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, డిమాండ్ మేరకు పుస్తకాలు తెప్పిస్తున్నారా లేదా అని ఇన్చార్జి లైబ్రరీను ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు జరిగిన వెంటనే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను తెప్పించి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కంప్యూటర్ సిస్టంలు కూడా తక్కువగా ఉన్నాయని ఆన్లైన్ పరీక్షలకు ప్రిపేర్ ప్రిపేర్



అవ్వడానికి అవసరమయ్యే కంప్యూటర్ సిస్టములను కూడా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రంథాలయ భవనం పాక్షికంగా దెబ్బతినిందని, ఫ్లోరింగ్ కూడా మరమ్మత్తులు చేయాల్సి ఉందని సంబంధిత పనులు పూర్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

విక్టోరియా రీడింగ్ రూమును సందర్శించిన కలెక్టర్
ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విక్టోరియా రీడింగ్ రూమ్ ఎప్పుడు



స్థాపించారు, బైలాస్ లో వున్న అంశాలు సంబంధిత వివరాలు అన్ని అందజేయాలని నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు. భవనానికి సంబంధించిన స్థలాల వల్ల ఎంత ఆదాయం వస్తుంది... ఆడిట్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూమ్ సేవలు మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, నంద్యాల అర్బన్ తాసిల్దార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిధులు వున్నా పనులు చేయరా.?

**-అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయండి.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణయా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:
జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు నిధులు వున్నా పనులు ఎందుకు చేపట్టడం లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లతో సమీక్ష నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 439 అంగన్వాడీ కేంద్రాలలో 231 టాయిలెట్లు, 425 త్రాగునీటి పైప్ లైన్లో ఏర్పాటుకు ప్రభుత్వం 1.55 కోట్ల రూపాయలను విడుదల చేసిందని నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. గత సమావేశంలో 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యాన్ని కేటాయించినప్పటికీ 25% కూడా పూర్తి చేయలేకపోయాడా పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడుతున్నాయని, మెటీరియల్ తెప్పించుకుంటున్నామని, త్వరగా పూర్తి చేస్తామని రకరకాల కారణాలు చెప్పడం సరికాదన్నారు. డిఈలు బాధ్యతగా తీసుకొని అన్ని మండలాల ఏఈలతో పనులను చేయించాలన్నారు. సీసీ డ్రైన్ల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. క్లస్టర్ సిడిపిఓలు ఏఈ లతో మాట్లాడి పనులు చేయించడానికి ఇబ్బందులు ఏంటి అని ప్రశ్నిస్తూ... మాట్లాడుతున్నామని




కాదు వెంటబడి పనులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. 25 అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్లు అవసరంలేదని చెప్తున్నారని వేరే అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత సిడిపిఓలు ఆదేశించారు.101 సాక్ష్యం అంగన్వాడీలకు 10 వేల రూపాయలు పోషక విలువలకు, 16 వేల రూపాయలు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు, 19,800 రూపాయలు అంగన్వాడీలలో మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మంజూరైన అంగన్వాడి కేంద్రాలలో సంబంధిత పనులు క్షేత్రస్థాయిలో అమలు కావాలని... తాను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాల పనులను ఆర్డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.

# టెన్త్ ,ఇంటర్ లో ప్రతిభ కనపరచిన హోంగార్డ్ పిల్లలకు ప్రోత్సాహకరంగా చెక్కులు అందజేత.

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 18:
నంద్యాల జిల్లాలోని హోంగార్డ్ కుటుంబాలలోని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా ,స్ఫూర్తిగా నిలవాలని జిల్లా ఎస్పీ తెలియజేస్తూ ప్రస్తుతం 2023-2024 సంవత్సరంలో టెన్త్ ,ఇంటర్ పరీక్షలలో 80%మరియు అంతకంటే ఎక్కువ శాతం ప్రతిభ కనబరిచిన 26 మందికి కొందరికి 2000/-రూపాయల చొప్పున మరికొందరికి 1000/- చొప్పున మొత్తం 46,000/-రూపాయలను ప్రోత్సాహకరంగా జిల్లా హోంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి చెక్ లను జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతులమీదుగా విద్యార్థినీ విద్యార్థులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ విధంగా హోంగార్డ్ కుటుంబాలను పిల్లలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చే ఈ చిరు కానుకలు మీకు ముందున్న జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ఇది ఒక ప్రోత్సాహకరంగా ఉంటాయని తెలియజేశారు.
మీ ముందున్న ఈ రెండు సంవత్సరాలు అనగా ఇంటర్మీడియట్ చాలా కష్టంతో కూడుకున్నదని ఈ సమయాన్ని వృధా చేయకుండా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు.మీరు ఇప్పుడున్న వయస్సులో సెల్ ఫోన్స్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో సమయం వృధా చేయకుండా మరియు అనవసరంగా బయట తిరుగుతూ చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు అలవాటు పడి మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలంటే ఇది చక్కని అవకాశామని తెలియజేశారు.ఈ రెండు సంవత్సరాలు తల్లిదండ్రులు మీ పిల్లలపై నిఘా ఉంచాలని చెడు స్నేహాలకు చెడు



అలవాట్లకు బానిసలు కాకుండా వారిని నియంత్రించి మంచి మార్గంలో నడిపించాలని భవిష్యత్తులో మీ పిల్లలు దేనిపై రాణించగలరు తెలుసుకొని ఆ దిశగా ముందుకు నడిపించాలని అప్పుడే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించగలరని మరియు అన్ని కాంపిటీషన్స్ ఎగ్జామ్స్ లో పాల్గొనేలా మీ పిల్లలను సిద్ధం చేయాలని తెలియజేశారు. ఇప్పటివరకు మీ యొక్క పర్సనల్ లైఫ్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ ను బ్యాలెన్స్ చేస్తూ మీ పిల్లలని చక్కగా చదివించారని ముందున్న చదువులలో మంచి మార్కులు సాధించే విధంగా మీ పిల్లలను ప్రోత్సహించాలని మరి ఒకసారి మనం కలుసుకునేటప్పుడు ఈ 26 మంది మాత్రమే కాకుండా ఇంకా ఎక్కువ మందితో ఈ యొక్క హాల్ నిండిపోయి మీ పిల్లలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా వారి జీవితాన్ని మంచి మార్గం వైపు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్ .యుగంధర్ బాబు, ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్ ఐ లు నాగభూషణం, మంజునాథ్ పాల్గొన్నారు.





# గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్ట ఉల్లంఘున బోర్డులను ప్రదర్శించండి.

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:
గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టంలోని నిబంధనలను అతిక్రమించిన నిర్వాహకులను, సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధ చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 125 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి, నిషేధ చట్టం నిబంధనలను అందరికీ కనపడేలా అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయలు జరిమానా, డాక్టర్లు అతిక్రమిస్తే సంబంధిత డాక్టర్ల లైసెన్స్ రద్దు తదితర అంశాలను కూడా బోర్డులలో ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని అన్ని సెంటర్లలో 15 రోజులలో ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత ఏర్పాటు ఫోటోలను తనకు సమర్పించాలన్నారు. జిల్లాలో 145 ప్రైవేట్ ఆస్పత్రులు, 82 ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, ఇప్పటివరకు ఎన్ని అబార్షన్లు జరిగాయి, కారణాలు ఏంటి సంబంధిత వివరాలన్నీ తనకు సమర్పించాలని సూచించారు. జిల్లాలో పురుష స్త్రీ సెక్స్ రేషియో తక్కువగా ఉందని... ఇందుకు సంబంధించి విశ్లేషణాత్మక నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సెక్స్ రేషియో గురించి మండలాల వారీగా సంవత్సరపు డేటాను తీసుకొని పరిస్థితులను నివేదికల్లో పొందుపరచాలన్నారు. ఇప్పటివరకు పోలీస్ సహకారం తీసుకొని ఎన్ని కేసులు నమోదు చేశారు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ప్రశ్నించారు

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ.

**-సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత.**
**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు

# విఆర్వో లను నియమించడంలో విఫలమైన అధికారులు.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
నంద్యాల పట్టణంలో వున్న సచివాలయాలలో వీఆర్వో లను కానీ ఇంచార్జి లను నియమించడంలో అధికారులు విఫలమైయ్యారని అందువలన ఎంతోమంది విద్యార్థులు వివిధ పోస్టులకు అప్లై చేసుకోవాల్సిన పరిస్థితులో వీఆర్వో లు లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. సచివాలయాలలో వీఆర్వో లను నియమించడం లో కూడా అధికారులకు సమయం లేదా ని వారు నాయకులను విమర్శించారు. ఇప్పుడు అంగన్వాడీ ఆయాలు టీచర్ హెల్పర్ ల పోస్టులకు అప్లై చేసుకునేందుకు రెసిడెన్సీ సర్టిఫికెట్ లకు సంతకాల కోసం నానా అవస్థలుపడుతున్నారని వారన్నారు. అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా కనీసం ఇంచార్జి లను నియమించాలని వారు డిమాండ్ చేశారు.



ఏపీ మోడల్ స్కూల్‌లో

# బిక్కు బిక్కు మంటూ విద్యార్థుల చదువులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
రాష్ట్ర ప్రభుత్వం వరదల విపత్తులతో ముందస్తు చర్యలు చేపట్టుటకు తుఫాన్ వల్ల ఎడతెరిపి లేని వర్షాలతో ఉరుములు మెరుపులతో కుండపోత వర్షంతో నదులు వంకలు ఏరులై పారే సమయంలో నంద్యాల జిల్లా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఒక పట్టు పరిశ్రమల శాఖకు సంబంధించిన బిల్డింగ్ నందు గత పది సంవత్సరములకు పైబడి పిల్లలు యొక్క విద్యాభ్యాసం కొనసాగుతూ ఉన్నది. ఈ యొక్క స్కూలు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు వందల సంఖ్యలో విద్యాభ్యాసంకొనసాగుతున్నది. ఇలాంటి సందర్భంలో స్కూల్ పిల్లల యొక్క భవనము ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వర్షం సంభవిస్తే ఏకకాలంలో భవనం కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నది. ప్రభుత్వ ఉన్నత అధికారులైన కలెక్టర్ వారు ప్రత్యక్షంగా వెళ్లి సందర్శిస్తే పిల్లలు యొక్క ప్రాణాలను కాపాడిన వారవుతారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి బడి పిల్లలను తరలించి బంగారు బాటను చూపిస్తారని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. పిడుగు సంభవిస్తే కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నది. సంబంధిత ఇంజనీర్ అధికారులు సూచనలతో విద్యార్థి యొక్క ప్రాణాలను, పాఠాలు బోధించేటువంటి ఉపాధ్యాయులను రక్షిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే స్కూల్లో ఉండేటువంటి పిల్లలకు గోడకు ఉండేటువంటి పానల్ ( బోర్డు)వర్షపు నీరుతో కరెంటు షాక్ రావడానికి ఆస్కారం కలదు,అన్ని విధాల ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలను చేపట్టవలయునని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రాధేయ పడుతున్నారు.







# గుల్యం అనాధ బాలికలకు నంద్యాల దూదేకుల సంఘం చేయూత.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 18:
కర్నూలు జిల్లా హోలహరి మండలం గూళ్యం గ్రామానికి చెందిన అనాధ బాలికలకు నంద్యాల దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా "బాబను సార్, రాష్ట్ర కోశాధికారి డా. దస్తగిరి పర్ల , జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి, పట్టణ అధ్యక్షుడు కంకర షేక్ షావలి ఆదేశాల మేరకు నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో 1,50,000 విరాళాన్ని స్వయంగా గుల్యం గ్రామానికి వెళ్లి అందజేయడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ దూదేకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, కోశాధికారి సోమశేఖర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ బాల ఉసెనీ, ఆలూరు తాలూకా దూదేకుల సంఘం అధ్యక్షుడు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శాలిసాహెబ్, దేవనకొండ దూదేకుల సంఘం గౌరవ అధ్యక్షుడు మాలిక్ భాషా (ములకన్న), గుల్లెం గ్రామ రాజక్ సాబ్, రాజా సాబ్ తదితరులు పాల్గొన్నారు. దస్తగిరి మాట్లాడుతూ..
కర్నూలు జిల్లా హోలహరి మండలం గూళ్యం గ్రామంలో తల్లి తండ్రి కోల్పోయిన ముగ్గురు అనాధ బాలికల గురించి చాలా పత్రికలలో కథనాలు వచ్చినాయని అందులో ఒక బాలిక శారీరక మానసిక వికలాంగురాలుగా ఉందని వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో డాక్టర్ బాబను గారి కుమార్తె ఎన్నారై పంపిన 85 వేల రూపాయలు నంద్యాల పట్టణ కమిటీ వసూలు చేసిన 65 వేల రూపాయలు మొత్తము కలిపి 1,50,000 గుల్యం లో ఉండే అనాధ బాలికలకు అందజేయడం జరిగిందని తెలిపారు. దస్తగిరి మాట్లాడుతూ వీరికి ఇప్పటి వరకు
1.గిద్దలూరు పాతిమా స్వచ్ఛంద సంస్థ కాశీం సర్ 100000
2. కర్నూల్ ఉశేన సాబ్ 100000
3. దూదేకుల ఉద్యోగుల సంఘం సిద్దయ్య వారి బృందం 100000
4.ఆలూరు, దేవనకొండ మండలాల దూదేకుల సోదరులు వసూలు చేసినవి



175.000
5. సాయిబాబా ఆదోని బందెనహాల్ , చిందనురు ప్రాంతాల నుండి వసూలు చేసినవి 160000
6. నంద్యాల బాబన్ సారు కూతురు %చీ=×% మరియు పట్టణ కమిటీ 150.000
7 లాయరు షైక్షవలి 50000
మొత్తం 835,000 వారికి అందించారని తెలిపారు

# తప్పుడు విద్యార్హత సర్టిఫికేట్లు జారీ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని ఎస్పీ కి ఫిర్యాదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 18:
ఎస్.సి బ్యాక్ లాక్ కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థలో అటెండర్ ఉద్యోగ నియామకం కొరకు 2018 సంవత్సరంలో నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అభ్యర్థులు పాఠశాలల్లో చదువకున్నా చదివినట్లు తప్పుడు విద్యార్హత సర్టిఫికెట్లు , పాఠశాలల్లో చదివిన మరికొందరు విద్యార్హత సర్టిఫికెట్లు తీసుకొని మొత్తం 20 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోని, విద్యార్హత సర్టిఫికెట్లు కర్నూలు గ్రంథాలయ సెక్రటరీ కి సమర్పించడం జరిగిందనీ బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.
జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థలో అటెండర్ ఉద్యోగ నియామకం కొరకు చేసుకున్న 20 మందిలో విద్యార్హత సర్టిఫికెట్లు జేన్యున్ (వాస్తవమైనవి) అంటూ తప్పుడు నివేదిక సమర్పించగా, అందులో శ్రీ సత్యవాణి విద్యామందిర్ హైస్కూల్ ఆత్మకూరు ద్వారా 8 వ తరగతిలో 600 మార్కులకు గాను 595 మార్కులు పొందినట్లు తప్పుడు విద్యార్హత సర్టిఫికేట్ పొందిన టి. నాగ భాస్కర్ కు కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థలో అటెండర్ ఉద్యోగం రావడం జరిగిందని తెలిపారు.
విచారణాధికారి శ్రీమతి యం. అనురాధ విచారణ చేపట్టి టి. నాగ భాస్కర్. జి. స్వర్ణలత ల విద్యార్హత సర్టిఫికెట్లు బోగస్ అని 30.09.2023ననే నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. తప్పుడు విద్యార్హత సర్టిఫికెట్లు జారీచేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాలపై, నంద్యాల డిప్యూటీ ఈఓ మొహమ్మద్ బేగ్, నంద్యాల ఎంఇఓ బ్రహ్మం, ఆత్మకూరు ఎంఇఓ జానకిరామ్ లపై క్రిమినల్ కేసు నమోదుకై ఆదేశాలు జారీ చేయాలని నేడు నంద్యాల జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసినట్లు తెలిపారు.






# ప్రజల పైన ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ బారాలు ఆపాలి. సిపిఎం

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 18:
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సి.పి.ఎం పార్టీగా నంద్యాల కరెంట్ ఆఫీస్ ముందర ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల పైన విద్యుత్ భారలు ఆపాలని ఒక గంట పాటు ధర్నా చేసి ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రమేష్ కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఏ. నాగరాజు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ముజఫర్, పార్టీ పట్టణ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గౌస్, డి.లక్ష్మణ్,వెంకటలింగం తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డు కుటుంబానికి 2 లక్షల రూపాయల చెక్ అందించిన జిల్లా ఎస్పీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
నంద్యాల జిల్లా నందు పనిచేస్తూ అనారోగ్య కారణాల చేత హోంగార్డు 256 ఏస్ .ఎం .డి హుస్సేన్ కు నంద్యాల కర్నూలు జిల్లాలకు చెందిన హోంగార్డ్స్ అందరూ కలిసి వారి కుటుంబానికి చేయూతగా 2,00,000/- రూపాయల చెక్ ను హుస్సేన్ భార్య అయిన షేక్.షహీన కు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# నంద్యాల జిల్లా ర్యాపిడ్ & బ్లిట్జ్ చదరంగం జట్టు ఎంపిక పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 18:
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీన క్రాంతి నగర్ నందు గల శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్ మరియు బ్లిడ్జ్ విభాగాలలో చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నారు. ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం నందు జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవి కృష్ణ , జి.రామ సుబ్బారెడ్డి,శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత ఎస్.
సుధాకర్ తెలిపారు.
ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9010451585
నంద్యాల జిల్లా చెస్ సంఘం:
అధ్యక్షులు: డాక్టర్. జి. రవికృష్ణ
ప్రధాన కార్యదర్శి: జి.రామ సుబ్బారెడ్డి.

# హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. యం.డి. జిలానీని సమస్యల పై కలిసిన ఏపీజీఈఓ జిల్లా కార్యవర్గ సభ్యులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గా భాధ్యతలు స్వీకరించిన డా. యం.డి. జిలానీ ని మర్యాదపూర్వకముగా కలిసి వివిధ సమస్యల పై వారితో చర్చించడం జరిగినది. అందులో భాగంగా సిబ్బంది కొరతగా ఉన్న వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టులు భర్తీ చేయాలని అదే విధంగా ఆదోని డివిజన్ నందు మెడికల్ కాలేజీ ప్రారంభం కానందున అక్కడికి బదిలీ చేసిన వారిని ఇక్కడి ఖాళీ పోస్టులలో వారిని నియమించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. సమస్యల పై సానుకులమైన నిర్ణయాలు తీసుకొంటామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి యస్.తిరుపాలయ్యా, జిల్లా సహ అధ్యక్షులు యం.శ్రీహరి, జిల్లా కోశాధికారి బీ.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు టి.జగదీశ్వరప్ప, డి.ఫక్రుద్దీన్, వి.డేవిడ్ సుందరం మరియు సిటీ అధ్యక్షులు కె.సత్యం, సిటీ ఆర్గనైసింగ్ కార్యదర్శి సర్వర్ బాష ఇతర కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన మహానంది ఎస్ఐ .




ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 18:
మహానంది మండలంలోని తమడ పల్లె సూర్య నంది ఆర్చి గేటు వద్ద వాహనాలను మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ ,హెల్మెట్, వాహనానికి సంబంధించిన పత్రాలు పరిశీలించి ఇవి లేనివారికి మరియు జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అకాల వర్షానికి అన్నదాతకు తీవ్ర నష్టం.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 18:
గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా అన్నదాత ఆశలు వర్షార్పణంఅయ్యాయి. ఆరుగాలం శ్రమించి చేతికి వచ్చే సమయంలో వరి పంట నేల పాలవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె ,నందిపల్లి, సీతారామపురం, తో పాటు ఇతర గ్రామాల్లో విరివిగా బోర్లు బావులు మరియు తెలుగు గంగ ,చెరువుల కింద వరి పంటను సాగు చేశారు. వరి పంట వెన్ను విడిచే సమయంలో వెన్ను విరిచిన అనంతరం తుఫాను, గాలుల వల్ల పంట నేలకొరవడంతో అన్నదాత లు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రతి ఎకరాకు కౌలుకు తీసుకున్న రైతు 30, 000 గుత్త చెల్లించడంతోపాటు మరో 30 వేలు పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపారు. కౌలు రైతులు కూడా అధిక సంఖ్యలో ఉండడంతో పాటు దేవాదాయ మరియు ఇతర మాన్యాలను సాగు చేస్తున్న రైతులు కూడా ఉన్న నేటికీ వారికి కౌలు కార్డులు అందించలేదని ఆరోపిస్తున్నారు. సొంత భూ యజమానులతో పాటు కౌలు రైతులకు కూడా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం ఏదో విధంగా ఆదుకొని ఆర్థిక సహాయ సహకారాలు అందజేయాల్సి ఉంటుంది. కానీ కౌలు రైతులకు ఎలాంటి కార్డులు లేకపోవడంతో ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఆదుకునే వారు ఎవరని ప్రశ్నిస్తున్నారు. దేవాదాయ శాఖ ద్వారా కౌలుకు తీసుకున్న రైతులకు దేవాలయ శాఖ రెవెన్యూ వారికి రైతులకు సంబంధించిన వివరాలు అధికారికంగా ధ్రువపరిచి ఇంతవరకు ఇవ్వలేదని సమాచారం . మహానంది మండలంలో నీ బొలవరం గ్రామంలో దాదాపు 80 ఎకరాలు మరియు మహానంది దేవస్థానం నకు సంబంధించి 100 ఎకరాలు దేవుని మాన్యాలుగా ఉన్నాయి. మిగతా గ్రామాల్లో కూడా ఆలయ భూములు ఉన్నాయి. వీటిని అన్నింటిని కౌలుకు రైతులు సాగు చేస్తున్నారు. వీరందరికీ ఎలాంటి కౌలుకార్డులులేవు. అధికారులుస్పందించి తక్షణం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



# పద్మావతి నగర్ లో వారాహి వైన్స్ ను ఎత్తివేయాలి.

**-అధికారులు చర్యలు తీసుకోకపోతే వైన్ షాప్ ల ఎదుట ధర్నా నిర్వహిస్తాం.**

**-అధికారులను హెచ్చరించిన ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా సహాయ కార్యదర్శి రవి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 18:
నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవి లు మాట్లాడుతూనంద్యాల పట్టణంలోనిత్యం విద్యార్థులతో మహిళలతో ప్రజలతో రద్దీగా ఉన్నటువంటి పద్మావతి నగర్ లో ఏర్పాటు చేసినటువంటి వారాహి వైన్స్ ను, నూతనంగా ఏర్పాటు చేయబోతున్న లిక్కర్ మార్ట్ ను తక్షణమే ఎత్తివేయాలనివారు అధికారులను డిమాండ్ చేశారు. అంతేకాకుండా నంద్యాల పట్టణంలో విద్యాలయాలు దేవాలయాల వద్ద,ప్రజలతో రద్దీగా ఉండేటువంటి ఏరియాలలో వైన్ షాపులకు అనుమతి ఇవ్వకుండా ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థులతో ప్రజలతో రద్దీగా



ఉన్నటువంటి పద్మావతి నగర్ లో ఏర్పాటు చేసినటువంటి వారాహి వైన్స్ మరియు లిక్కర్ మార్ట్ను తక్షణమే ఎత్తివేయాలని వారు కోరారు. అధికారులు స్పందించకపోతే అదే వైన్ షాప్ ల ఎదుటనే విద్యార్థులు ప్రజలతో కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహ కార్యదర్శి ఎర్రి స్వామి,నంద్యాల పట్టణ నాయకులు సిద్ధూ,ఏఐవైఎఫ్ నాయకులు మహి తదితతులు పాల్గొన్నారు

# తమిళ రాజకీయాల్లోకి జనసేనాని..?

చెన్నై, అక్టోబరు 18,
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు ఇటీవల రాజకీయ చర్చల్లో తెగ వినిపిస్తోంది. కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాలేదు పవన్ పేరు.. దేశ రాజకీయాల్లో కూడా పవన్ పేరు ఇప్పుడు తీవ్ర చర్చకు వస్తున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం పవన్ వైఖరని చెప్పవచ్చు. మరి ఇంతలా పవన్ కళ్యాణ్ అన్నింటా వైరల్ అయ్యేందుకు దారి తీసిన పరిస్థితులలో మొదటగా.. తమిళులపై ప్రేమ కురిపించడమే. ఒకరితో విభేదం, మరొకరితో సన్నిహితంగా ఉంటూ తమిళ రాజకీయాల్లో కూడా తన హవా కొనసాగిస్తున్నారు పవన్ కళ్యాణ్. అసలు డిప్యూటీ సీఎం పవన్ మదిలో ఏముంది ? ఎందుకు ఇంత తమిళులపై ప్రేమ కురిపిస్తున్నారనే ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ ఇటీవల సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి ఆజ్యం పోసింది మాత్రం తిరుమల లడ్డు వ్యవహారమే. దీక్ష చేపట్టిన పవన్.. తిరుమల శ్రీవారిని దర్శించి దీక్షను విరమించారు. అలాగే తిరుపతి వేదికగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం వారాహి డిక్లరేషన్ ప్రకటించేందుకు వారాహి సభను సైతం నిర్వహించారు. ఈ సభలో పవన్ చేసిన ప్రసంగంకు తమిళనాట వేడెక్కిందని చెప్పవచ్చు. పవన్ తన ప్రసంగంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ ను టార్గెట్ చేస్తూ.. సనాతనధర్మం గురించి గతంలో స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగానే విమర్శించారు. అది కూడా తమిళంలో నేనున్నాను.. సనాతనధర్మ పరిరక్షణ కోసం.. ఎవరినైనా ఎదురిస్తాను అంటూ వార్నింగ్ ఇచ్చినట్లుగా పవన్ ప్రసంగం సాగిందఇక తమిళ సోషల్ మీడియా పవన్ ను ట్రోలింగ్ చేసే స్థాయికి వెళ్లిందంటే.. అక్కడ పవన్ వ్యాఖ్యల సెగ ఏ మేరకు తాకిందో చెప్పనవసరం లేదు. అలా చెప్పిన పవన్.. కొద్దిరోజులకు డీఎంకే బద్ధశత్రువైన అన్నాడీఎంకే వ్యవస్థాపకులు ఎంజీఆర్ ను పొగుడుతూ.. ట్వీట్ చేశారు. ఇక డీఎంకే నుండి ట్వీట్ ల వర్షం కురిసి, ఏకంగా పవన్ ను ట్రోలింగ్ చేయగా, అందులోకి సినీనటుడు ప్రకాష్ రాజ్ కూడా ఎంటర్ అయ్యారు. ప్రకాష్ రాజ్, స్టాలిన్ కు మద్దతుగా ట్వీట్ లు చేస్తూ పవన్ టార్గెట్ చేశారు. ఇలా తమిళనాట పవన్ వ్యాఖ్యలు రచ్చ రచ్చకు దారి తీశాయి. ఇది ఇలా ఉంటే



తాజాగా అన్నాడీఎంకే పార్టీ 53 వసంతాలు పూర్తి చేసుకోగా, పవన్ చేసిన ట్వీట్ తమిళ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. 53 వ వార్షికోత్సవం సందర్భంగా, పార్టీ నాయకత్వం, సభ్యులు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. దీనిని 1972 అక్టోబర్ 17న పురాణ “పురాత్చి తలైవర్” తిరు ఎంజి రామచంద్రన్ స్థాపించారు. తమిళనాడులో అన్నాడీఎంకే వేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా మారింది. ఎంజీఆర్ పేదల అభ్యున్నతికి లోతుగా కట్టుబడి ఉన్నారు, ఎవరూ ఆకలితో లేరని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చారంటూ.. దివంగత ముఖ్యమంత్రి జయలలిత, అలాగే పన్నీర్ సెల్వం, ఇతర నేతలను కూడా ప్రశంసించారు. ఈ ట్వీట్ వెనుక, తమిళుల మైత్రికి పవన్ పాకులాడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే ఇటీవల తమిళ నటుడు కార్తీ హైదరాబాద్ లో తన సినిమా సత్యం సుందరం ప్రమోషన్ వేదికలో పాల్గొన్నారు. అక్కడ యాంకర్ లడ్డు గురించి చేసిన వ్యాఖ్యలకు కార్తీ అడ్డుతగిలినట్లుగా ఆన్సర్ ఇచ్చారు. దీనితో కార్తీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు పవన్. కార్తీ కూడా వెంటనే స్పందించి సారీ చెప్పేశారు. ఆ సమయంలో కూడా పవన్ ను టార్గెట్ చేస్తూ తమిళ సోషల్ మీడియా పవన్ తప్పు చేశారంటూ కోడై కూసింది. దీనితో పవన్ కూడా మళ్లీ వివరణ ఇచ్చుకున్నారు. అలా తమిళుల చేత కొంత వ్యతిరేక పవనాలు వీయించుకున్న పవన్.. ఆ పరిస్థితిని సద్దుమణిగించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కూడా పొలిటికల్ అనలిస్టులు తెలుపుతున్నారు. ఏదిఏమైనా ఏపీ డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్.. అన్నాడీఎంకేకు మద్దతుగా నిలిచినప్పటికీ, తమిళనాట ఏదో స్కెచ్ వేస్తున్నారని, అందుకే అన్నాడీఎంకే మైత్రి కోసం పాకులాడుతున్నట్లు గాసిప్స్ ఊపందుకున్నాయి. మరి ఇది వాస్తవమో.. కాదో కానీ పవన్ ట్వీట్ మాత్రం రాజకీయ చర్చలకు దారితీసింది.



# పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేస్తున్న మద్యం షాపులను తొలగించాలి.

**-దేవాలయాలు - బస్ సెల్టర్ - తొగడ్చేడు మెట్ట వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపును వేరే ప్రాంతానికి మార్చాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 18:
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లిక్కర్ మార్టులో ఏర్పాటు చేస్తున్న మద్యం షాపును ఇతర అభ్యంతరాలు లేని ప్రాంతానికి మార్చాలి , లేదంటే మహిళలు - విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిస్తాం. నేడు నంద్యాల ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపర్డెంట్ ఎస్.రవికుమార్ కు పద్మావతి నగర్లో మద్యం షాపులు ఏర్పాటు వలన సమస్యలు వివరించి వినతిపత్రాన్ని అందజేసిన ప్రజాసంఘాల నేతలు రామినేని రాజునాయుడు , నాగసారి సుంకన్న , దిలీప్ రాజు , తొగడ్చేడు గ్రామస్తులు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్లో రెండు ప్రముఖ ప్రైవేట్ కాలేజీలలో విద్యార్థినీ - విద్యార్థులు 3వేల మంది చదువుతున్నారనీ , అలాగే పద్మావతి నగర్లో నాలుగు ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్లు కలవని - ఈ ప్రాంతలో నిత్యం విద్యార్థులతో - రోగులతో మహిళలు తిరిగే ప్రాంతంలో మద్యం షాపులు ఏర్పాటును యజమాన్యాలు మానుకొని ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాలని , అలాగే దేవాలయాలు - బస్టాప్ వద్ద తొగడ్చేడు మెట్ట వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపును ఇతర ప్రాంతానికి తరలించాలని కోరుతూ ప్రజా సంఘాల నేతలు రామినేని రాజునాయుడు , నాగసారి సుంకన్న , దిలీప్ రాజు , తొగడ్చేడు గ్రామస్తులు నంద్యాల ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపర్డెండ్ ఎస్.రవికుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , ఎన్టీఆఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న , జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ రాజు మాట్లాడుతూ పద్మావతి నగర్ లో విద్యార్థులకు - మహిళలకు ఇబ్బంది కలిగించే ఈ మద్యం షాపులను ఎత్తివేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

# ఆస్ట్రేలియా తెలుగు ప్రజల ఆథిత్యం మరువలేనిది.

**–నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 18:
ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ లో శుక్రవారం తెలుగు ప్రజల ఆథిత్యం మరువలేనిదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ తెలుగు ప్రజలు లగడపాటి సుబ్బారావు, గోపి నంబాల, కొణిదెన శ్రీకాంత్ తాతిన సుమ , దాసరి సుమన్, సూరపనేని ప్రకాష్ , జొన్నలగడ్డ నర్మద, విషర్ల నితిన్ తదితరులు తనను, తన భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లకు అతిథిత్యం ఇచ్చి గౌరవించడం గొప్ప అనుభూతిగా నిలుస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి ప్రభుత్వం విజయానికి తమ వంతు పాత్ర పోషించిన ఆస్ట్రేలియా తెలుగు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు శబరి తెలిపారు. మీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందని, ఎంపీగా నా బాధ్యత కూడా ఉంటుందని ప్రజల కష్టాలు తొలగించేందుకు పనిచేస్తామని చెప్పారు.